ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



చిత్తడిగా మారిన సభా ప్రాంగణం.. మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.లావణ్యను పరిచయం చేస్తున్న జగన్

వర్షంతో సిఎం సభకు ఆటంకం

- రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం - క్లుప్తంగానే ప్రసంగం
- జగన్ మాట్లాడుతుండగానే వెనుదిరిగిన కొంతమంది జనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సిఎం జగన్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం సభకు శుక్రవారం సాయంత్రం గుంటూరులో వర్షం తీవ్ర ఆటంకంగా మారింది. సభ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం అవుతుందని భావించినా ఎండ తీవ్రత దృష్ట్యా 4 గంటలకు ప్రారంభించాలని తలపెట్టారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ఏటుకూరు సభా ప్రాంగణంలో మొత్తం వర్షం నీరు నిలిచింది. దీంతో మొత్తం చిత్తడిగా మారడంతో సభకు వచ్చిన ప్రజలంతా చెల్లాచెదురయ్యారు. సాయంత్రం 4 గంటల తరువాత బస్సులో వచ్చిన వారు చాలా మంది కిందకి దిగలేదు. బస్సులోనే ఉండిపోయారు. సబా ప్రాంగణం అంతా బురదగా మారడంతో మొత్తం టార్పాలిన్ పట్టాలు కప్పి వైసిపి నాయకులు సర్దుబాటు చేశారు. సభా ప్రాంగణంలోని హోర్డింగ్‌లు, కటౌట్‌లు, ఫ్లెక్సీలు నేలకూలాయి. దాదాపు మూడు గంటల ఆలస్యంగా రాత్రి 6.50 గంటలకు సిఎం జగన్ సభా ప్రాంగణంలోకి ప్రవేశించారు. గంటకు పైగా మాట్లాడే సిఎం 20 నిమిషాలకే ప్రసంగాన్ని ముగించారు. సిఎం ప్రసంగిస్తుండగానే సభలో ఉన్న కొద్దిపాటి మంది ప్రజలు అర్ధాంతరంగా వెనుదిరిగారు. తరువాత అభ్యర్థులను పరిచయం చేసి ముగించారు.

టిడిపి వస్తే సంక్షేమం అడుగంటిపోతోంది : సిఎం జగన్

టిడిపి అధికారంలోకి వస్తే ప్రస్తుతం తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కావని సిఎం జగన్ అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన మోసాలపై ప్రతి ఇంట్లో దీనిపై చర్చ జరగాలన్నారు. వారు గెలిస్తే రానున్న ఐదేళ్ల మన జీవితం ఆ పాలకుడి మీద ఆధారపడి ఉంటుంది, మన బతుకులు అంధకరమవుతాయి, పిల్లల జీవితాలు చిన్నాభిన్నమవుతాయి, రైతులు మోసపోయి ఆత్మహత్యాలు జరుగుతాయి, అక్కచెల్లెమ్మల బతుకులు ఆతలాకుతలమవుతాయి, అవ్వాతాతల సంక్షేమం అడుగంటిపోతుంది.. అని ప్రతి ఇంట్లో చర్చ జరగాలని కోరారు. కొత్త హామీలతో వస్తున్న ఎన్‌డిఎ కూటమి పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రస్తుత ఎన్నికలు విశ్వసనీయతకు, మోసానికి జరుగుతున్న యుద్ధమని చెప్పారు. వాలంటీర్లు ఇంటికి రావాలన్నా, లంచాలు, వివక్ష లేని ప్రభుత్వాం కావాలన్న, మన పిల్లలకు మంచి చదువులు బాగు పడాలన్నా, మన

▶ 2లో



ఐక్యతా అభివాదం చేస్తున్న నాయకులు

రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం

బిజెపి, దాని తొత్తు పార్టీలను ఓడించాలి - బహిరంగ సభలో శ్రీనివాసరావు, రామకృష్ణ పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించటం ద్వారా దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టాలని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఇండియా బ్లాక్ మద్దతుతో గుంటూరు పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పరిచయ బహిరంగ సభ శుక్రవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకపోవటంతో సామాన్యుల సమస్యలను ప్రస్తావించే వారే కరువయ్యారన్నారు. రాష్ట్రానికి తీవ్ర మోసం చేసిన మోడికి అంటకాగుతూ, అవినీతి కేసుల్లో జైళ్లకు వెళ్లి, బైయిలుపై బయటకొచ్చిన నేతలు కావాలా..? అని ప్రజలు ప్రశ్నించుకోవాలని కోరారు. మోడీ పాలనలో 95 శాతం ఈడీ, ఐటి దాడులు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకొని సాగాయన్నారు. రూ.350 కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టి నోటీసు అందుకున్న అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత బిజెపిలో చేరగానే ఆమెపై చర్యలు ఆగిపోయాయన్నారు. ప్రజలకు రూ.2.8 లక్షల కోట్లు ఇచ్చానని చెబుతున్న జగన్మోహన్‌రెడ్డి వివిధ రకాల పన్నులు, విద్యుత్ చార్జీలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసరాల ధరలు పెంచటం ద్వారా ప్రజల నుండి లాక్కున్నది ఎంతో కూడా చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి, మోడీకి సాగిల పడుతున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, స్వేచ్ఛగా అభిప్రాయాలు వెల్లడించే అవకాశం లేదన్నారు. పదేళ్ల ప్రధానిగా ఉన్న మోడీ ఏమి చేశారో చెప్పాలన్నారు. వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామన్న హామీ విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఊసే లేదని, రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, నల్లధనం వెలికి తీయలేదని విమర్శించారు. చెప్పుకోవటానికి ఏమీలేక మైండ్‌గేమ్ రాజకీయాలకు తెరతీశారని అన్నారు. మోడీ పాలన పట్ల 65 శాతం మంది సంతృప్తిగా లేరని పలు సర్వేలు చెబుతున్నాయని, ప్రజలు కుల, మతాలకు అతీతంగా కలిసి జీవించాలని అనుకుంటున్నారన్నారు. పదేళ్ల కాలంలో రూ.155 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోడీ మోపారన్నారు. ఎన్నికల్లో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సమస్యల గురించి కనీసం చర్చ జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క శాతం ఓట్లు కూడా లేని బిజెపికి ఆరు ఎంపి స్థానాలు కేటాయించారని విమర్శించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి

▶ 2లో

ఇంటర్ ఫలితాల్లో గుంటూరు

- జూనియర్ ఇంటర్‌లో 81 శాతం, సీనియర్ ఇంటర్‌లో 87 శాతం ఉత్తీర్ణత
- ఫలితాల్లో బాలికలదే హవా

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్‌లో 81 శాతం, సీనియర్ ఇంటర్‌లో 87 శాతం ఉత్తీర్ణత శాతంలో గుంటూరు జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. గతేడాది స్థానాన్ని నిలబెట్టుకుంది. జూనియర్ ఇంటర్‌లో జనరల్ విద్యార్థులు 30306 మంది పరీక్షకు హాజరు కాగా 2436 మంది, ఒకేషనల్‌లో 868 మందికిగాను 503 మంది ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ ఇంటర్‌లో జనరల్ విద్యార్థులు 26007 మందికిగాను 22673 మంది, ఒకేషనల్ విభాగంలో 946 మందికిగాను 604 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది. జూనియర్



ఇంటర్‌లో బాలురు 79 శాతం ఉత్తీర్ణులయితే, బాలికలు 84 శాతం, సీనియర్ ఇంటర్‌లో బాలురు 86 శాతం, బాలికలు 89 శాతం ఉత్తీర్ణులయ్యారు. గతేడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణతా శాతం మెరుగుపడింది. గతేడాది ఉమ్మడి జిల్లా ఒక యూనిట్‌గా ఉత్తీర్ణత శాతాన్ని వెలువరించగా, ఈ సారి కొత్తగా ఏర్పడిన జిల్లాల ప్రాతిపదిన వెల్లడించారు. గతేడాది కంటే సీనియర్ ఇంటర్‌లో 9 శాతం, జూనియర్ ఇంటర్‌లో 13 శాతం ఉత్తీర్ణత మెరుగుపడింది. ఫెయిల్ అయిన వారికి, మార్కులు పెంచుకోవాలనుకునే వారి కోసం మే 24 నుండి జూన్ 1 వరకూ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. దీని కోసం ఏప్రిల్ 18-24వ తేదీ వరకూ పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

నేడు రెండుచోట్ల చంద్రబాబు సభలు

ప్రజాశక్తి - తాడికొండ, ప్రత్తిపాడు

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రం గుంటూరు జిల్లాలోని తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రజాగళం బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభ జరగనుండి ఏర్పాట్లను చంద్రబాబు భద్రతా సిబ్బందితో కలిసి టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. తాడికొండలో సభ అనంతరం నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని మారుతి థియేటర్ సెంటర్‌లోని భవానీ కాంప్లెక్స్ వద్ద సభలో చంద్రబాబు పాల్గొంటారు. ఈ మేరకు ఏర్పాట్లను కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు శుక్రవారం పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా ప్రత్తిపాడు సభలోనే చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, అనుచరులు టిడిపిలో చేరనున్నట్లు సమాచారం.

రసవత్తరంగా జెడ్‌పి రాజకీయం

టిడిపిలో చేరిన క్రిస్టినా దంపతులు - భారీ మెజార్టీ ఉన్నా ముందస్తు ఎత్తుగడ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



టిడిపిలో చేరుతున్న క్రిస్టినా దంపతులు.. ఇన్‌సెట్‌లో వైసిపికి రాజీనామా లేఖ

జిల్లా పరిషత్ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఆమె భర్త సురేష్‌కుమార్ శుక్రవారం బాపట్ల జిల్లా కొల్లూరులో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరడంతో వైసిపి నాయకులు ఖంగుతి న్నారు. 57 మంది సభ్యులున్న జిల్లా పరిషత్‌లో టిడిపికి కేవలం ఒక్క జెడ్‌పిటిసి మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఆమె పదవిలో కొనసాగే అవకాశం ఉంది. కానీ ముందస్తు వ్యూహంతో ఆమె టిడిపిలో చేరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడయినా తమకు ఇబ్బందులు తప్పవని భావించి ముందుగానే టిడిపిలో చేరారని తెలిసింది. వైసిపిలో తమకు గుర్తింపు లేదని, కనీసం తమకు సిఎం అప్పాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని క్రిస్టినా ఆరోపించారు. నిధులు కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయిందని ఆమె సిఎం జగన్‌కు పంపిన రాజీనామా

▶ 2లో

'ఎస్‌బిజి' విద్యార్థిని మొగల్ బేగంకు రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు

ప్రజాశక్తి-సత్తెనపల్లి


మొగల్ బేగం, షేక్ సుమియా

ఇంటర్ పరీక్ష ఫలితాలలో సత్తెన పల్లిలోని ఎస్‌బిజి జూని యర్ కళాశాల విద్యార్థిని మొగల్ బేగం, ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించినట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ మట్ట సుబ్రహ్మణ్యేశ్వరరావు శుక్ర వారం తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 427 మార్కులతో టౌన్ ఫస్ట్ షేక్ సుమియా, సీనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 980,961,955 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో అన్ని గ్రూపులలో 'కృష్ణవేణి' విద్యార్థులు టౌన్ ఫస్ట్

ప్రజాశక్తి-సత్తెనపల్లి


షేక్ రీనా షేక్ రేష్మ పి.మాధవి

ఇంటర్ పరీక్ష ఫలితాలలో కష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో అత్యధిక మార్కులతో అన్ని గ్రూపులలో ప్రథమ స్థానం సాధించారని కళాశాల డైరెక్టర్ వీరబల్లి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించిన షేక్ రీనా (హాల్ టికెట్ నెంబర్:2415220349) పట్టణంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 964 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానం సాధించిన షేక్ రేష్మ (హాల్ టికెట్ నెంబర్: 2415220293) ను ఆయన అభినందించారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను పి.మాధవి, హాల్ టికెట్ నెంబర్ 2415121041)459 మార్కులు, ఎ.కృప (హాల్ టికెట్ నెంబర్:2415121827)458 మార్కులు, అంబటి బాల సుష్మ (హాల్ టికెట్ నెంబర్: 2415121726) 458 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారని అన్నారు. 470 మార్కులకు గాను 400 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు ఒక కృష్ణవేణి కళాశాల లోనే 39 మంది ఉన్నారని అన్నారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఎస్ మీనాక్షి (హాల్ టికెట్ నెంబర్:241 5121404) 440 మార్కులకు గాను 413 మార్కులు సాధించి పట్టణంలో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ సిఇసి విభాగంలో గాడిదపాటి స్వరూప (హాల్ టికెట్ నెంబర్ 2415131387) 421 మార్కులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వి.శ్రీనివాసరావు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకులాల్లో పెరిగిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : విజయపురిసౌత్ లోని గురకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. స్థానిక ఏపీఆర్జేసి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 95 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధిం చినట్లు ప్రిన్సిపాల్ ఎన్.సరోజిని శుక్రవారం తెలిపారు .ప్రిన్సిపాల్ విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో 153 మంది విద్యార్థినులకు గాను 146 మంది ఉత్తీర్ణత సాధించగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 84 శాతం మంది ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు.173 మందికి గాను 145 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో ఐఎన్వి ప్రసాద్ 1000 మార్కులకు గాను 971 మార్కులు, బైపీసీ లో ఆర్.హర్షవర్ధన్ 967 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో వి.నర్సింహారెడ్డి 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించగా, బైపీసీ లో టి.హర్ష నిఖిల్ 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళా శాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 97 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.మేరీ మంజుల తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 61 మంది విద్యార్థినులకు గాను 59 మంది ఉత్తీర్ణత సాధించగా,మొదటి సంవత్సరంలో 81 శాతం మంది ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు.

పెండింగ్, సమ్మెకాలపు జీతాలివ్వండి

అంగన్వాడీల సమస్యలపై ఐసిడిఎస్ పీడీ కార్యాలయంలో వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


ఐసిడిఎస్ పీడీ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

అంగన్వాడీల సమ్మె సందర్భంగా 42 రోజుల సమ్మె కాలానికి ఇస్తామన్న వేతనంతో పాటు గతనెల వేతనం కూడా సకాలంలో చెల్లించి ఆర్థిక ఇబ్బందులు నుండి కాపాడాలని అంగన్వాడీలు కోరారు. ఈ మేరకు ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పీడీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ బాబురావుకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు గౌరవ వేతనాలతో పని చేస్తున్న అంగన్వాడీలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కనీసం వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బాలామృతం, పాలు, గుడ్లు, ఇతర పోషకాహారం సరైన సమయంలో సరిపడా రావడం లేదన్నారు. ఆయా పోషకాహార పదార్థాల్లో డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వచ్చాయన్నారు. వేసవి సెలవులు ముందు హెల్పర్లకు, తర్వాత టీచర్లకు ఇవ్వాలని కోరారు. సమ్మె కాలం వేతనాలు ఇప్పటికి 5 జిల్లాలలో చెల్లించారని, పల్నాడు జిల్లాలోనూ చెల్లిం చాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాధవి, సాయి కుమారి, బివి రమణ, పద్మ తదితరులున్నారు. ఇదిలా ఉండగా సమస్యలపై పీడీ కె.ఉమారాణిని ఫోన్‌లో సంప్రదించగా ఆమె మాట్లాడుతూ మార్చి నెల వేతనాలకు ప్రతిపాదనలు పంపించామని, నాలుగు రోజుల్లో అంగన్వాడీల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. సమ్మె వేతనాలూ త్వరలో విడుదలయ్యేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని, పోషకాహారం సరిగా అందేలా చూస్తామని చెప్పారు.



నీళ్లతో ప్రధాన కాల్వ కళకళ..

ఈపూరు మండలం ఊడిజర్ల సమీపంలో కుడి ప్రధాన కాల్వలో సాగర్ జలాలు

ప్రజాశక్తి-ఈపూరు

నీటి కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు చాలా రోజులు తర్వాత సాగర్ కుడి ప్రధాన కాల్వలో సాగర్ జలాలు నిండుకుండలా ప్రవహిస్తూ దర్శనమిచ్చాయి. బొమ్మరాజు పల్లి, ఈపూరు, ఊడిజర్ల, అగ్నిగుండాల, బొల్లాపల్లి మండలం మూగచింతల పాలెం గ్రామాల మీదుగా సాగర్ జలాలు శుక్రవారం ప్రకాశం జిల్లాలోకి చేరాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కాల్వలకు నీటి విడుదల లేకపోవడంతో కొద్ది నెలలుగా భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లు మొండికేశాయి. గృహ అవసరాలకు వినియోగించే బోర్లు సైతం నీటిని సరిపడా నీరివ్వడం లేదు. రక్షితనీటి పథకాల ద్వారా గ్రామాలకు నిరందించే చెరువులు సైతం నిండుకోవ డంతో గ్రామాలను నీటి కష్టాలు చుట్టుముట్టాయి.

ఈ క్రమంలో ప్రభుత్వం తాగునీటి అవసరాల కోసం రోజుకు 5500 క్యూసె క్కుల చొప్పున మొత్తంగా ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయడంతో 10 రోజుల పాటు నీటి విడుదల కొనసాగుతుంది. పంచా యతీలు, మున్సిపాల్టీల పరిధిలోని చెరువు లను, నీటి కుంటలను నింపే పనిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమగ్నమయ్యారు.



'బీసీలను మోసం చేసిన వైసిపి'

ప్రజాశక్తి - వినుకొండ

బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలు తొలగించి మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐక్యంగా తగిన గుణపాఠం చెప్పాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన జయహో బీసీ సభకు ప్రజలు వేలాదిగా పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా జన సందోహంగా మారింది. ఈ సందర్భంగా నరసరావుపేట టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, వినకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. టిడిపి పాలనలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసిపి పాలనలో జగన్ రెడ్డి 24 శాతానికి తగ్గించి బీసీలను దగా చేశాడని విమర్శించారు. బీసీ నేత,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీ నాయకత్వాన్ని అవమానపరచడం, కించపరుస్తూ అగౌరపరచారని ఇటువంటి అహంకార వైసిపిని బీసీలంతా ఐక్యంగా రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైసిపి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బలహీనవర్గాలకు ప్రాధాన్యత లేకపోగా తీరని అవమానం చేశారని అన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కారంపూడి

నరమాలపాడు నుండి పేట సన్నెగండ్ల వరకు మాచర్ల రోడ్ ప్రధాన రహదారి అద్వాన్నంగా ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు అధ్వన్నంగా ఉండటం వల్ల పొగ మంచును తలపించేలా దుమ్ము,ధూళి విపరీతంగా వస్తుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురయ్యారు . మాచర్ల ఎం ఎల్ ఏ పిన్నెల్లి రామకష్ణారెడ్డి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చెసింది. ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒప్పిచర్ల బస్ స్టాండ్ నుండి నూతన తారు రోడ్ పనులు ప్రారంభించారు.

తాగునీటి చెరువులు నూరుశాతం నింపాలి

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

నాగార్జున సాగర్ కుడి కాల్వ, కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వకు విడుదల చేసిన నీటి ద్వారా జిల్లాలో తాగునీటి చెరువులను నూరు శాతం నింపేలా ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. దీనిపై మండల, మున్సిపల్ అధికారులతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. తాగునీటి అవసరాల కోసం ఏప్రిల్ 17వ తేది వరకే నీటిని విడుదల చేస్తారని, షెడ్యూలు ప్రకారం చెరువులు నింపేలా పర్యవేక్షించాలని, నీటిని పంటలు, ఇతర అవసరాలకు మళ్లించకుండా ఇరిగేషన్ ఇంజనీర్లు, మండల, గ్రామస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. కెనాల్ నీటి సరఫరాను డ్రోన్ కెమెరాల ద్వారా తరుచు పరిశీలించాలన్నారు. తాగునీటి పథకాలకు ఆకస్మాత్తుగా వచ్చే రిపేర్లను తక్షణమే మరమ్మత్తులు చేసేలా అవసరమైన సిబ్బందిని, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

వర్షంతో సిఎం సభకు ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

హాస్పిటల్స్, వ్యవసాయం మేరుగు పడాలన్నా వైసిపిని మరోసారి గెలిపించాలని కోరారు. సభలో వైసిపి అభ్యర్థులు కిలారి రోశయ్య (గుంటూరు లోక్‌సభ), నూరిఫాతిమా (గుంటూరు తూర్పు), విడదల రజని (గుంటూరు పశ్చిమ), బలసాని కిరణ్ (ప్రత్తిపాడు), మేకతోటి సుచరిత (తాడికొండ), మురుగుడు లావణ్య (మంగళగిరి), అంబటి మురళీ (పొన్నూరు), అన్నాబత్తుని శివకుమార్ (తెనాలి)ని ప్రజలకు సిఎం పరిచయం చేశారు. సభలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యేలు ముస్తాఫా, మద్దాలి గిరిధర్, ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

షేక్.మస్తాన్‌వలి మాట్లాడుతూ మోడీ పెరుగుతున్న ధరలపై మాట్లాడలేని పిరికి ప్రధాని అని విమర్శించారు. పదేళ్లలో ఎన్ని పరిశ్రమలు తెచ్చారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? మహిళా సాధికారతకు చేసిందేమిటి? జాతి సంపద పెంచారా? అని నిలదీశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకర్, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ కాంగ్రెస్ అభ్యర్థులు జె.రవీంద్రనాథ్, కొరివి వినయ్‌కుమార్, చిలకా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచారార కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు కె.మాల్యాద్రి, కె.నళినీకాంత్ పాల్గొన్నారు.

రసవత్తరంగా జెడ్‌పి రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

పత్రంలో పేర్కొన్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా 2021 సెప్టెంబరు 25న ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు 2014 ఎన్నికల్లో తాడికొండ నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018 వరకు వైసిపి తాడికొండ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఆమె పదవీ కాలం 2026 వరకు ఉంది. అయితే గతేడాది ఫిబ్రవరిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తరువాత కత్తెర సురేష్‌కుమార్‌ను తాడికొండ వైసిపి సమన్వయకర్తగా నియమించారు. వైసిపి తాడికొండ టిక్కెట్ వస్తుందని భావించి ఆయన చురుగ్గా పనిచేశారు. తీరా ఇటీవల అభ్యర్థుల ఎంపికలో తాడికొండ సీటు మేకతోటి సుచరితకు ఇవ్వడం, ప్రత్యామ్నాయంగా ఎక్కడా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన నాలుగు నెలలుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. అయినా జిల్లా నాయకులెవ్వరూ పట్టించుకోలేదు. ఇప్పుడు క్రిస్టినాను పదవి నుంచి ఎలా తొలగించాలా అనే అంశంపై వైసిపి నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్థానం ఎస్‌సి మహిళకు రిజర్వు చేయడంతో వైసిపి నుంచి క్రిస్టినాకు అవకాశం కల్పించారు. 2021 ఎన్నికలల్లో ఆమె ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. వైసిపికి వీర విధేయులుగా ఉన్న క్రిస్టినా దంపతులు తాడికొండ పరిణామాలపై మనస్తాపంతోనే పార్టీకి దూరమయ్యారని ప్రచారమవుతోంది.

టిడిపి కార్యకర్తపై దాడి

ప్రజాశక్తి - రెంటచింతల

ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి కార్యకర్తపై వైసిపికి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని తుమ్మకోటకు చెందిన పటాన్ జలీల్‌ఖాన్ కొద్ది రోజుల కిందట వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి టిడిపి తరుపున ప్రచారాన్ని తుమ్మకోటలో ఆ పార్టీ శ్రేణులు చేపట్టగా వైసిపికి చెందిన రషీద్, కుప్పుద్దీన్, ఇద్దరు వాలంటీర్లు, మరికొందరు జలీల్ ఖాన్‌తో వాదన పెట్టుకుని దాడి చేశారు. ఇది తెలిసిన సమీపంలోని టిడిపికి చెందిన మరో బృందం అక్క డికి వస్తుండగా దాడికి పాల్పడిన వారు పరారయ్యారు. జలీల్‌ఖాన్‌కు చేయి విరిగింది, తలకు గాయ మైంది. ఆయన తోపాటు చాంద్ బాషాకూ గాయ లవ్వగా, వీరిద్దర్నీ మాచర్ల ప్రభుత్వ వైద్య శాలకు తర లించారు. క్షత గాత్రుల వద్ద మాచర్ల పోలీసులు వాంగ్మూలం తీసు కున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.P. No. 15/2024

Between :
1. Shaik Yelavarthipati Vali
2. Shaik Yelavarthipati Shabbeer
...Petitioners

and

1) Galam Bhulakshmi
2) Kommera Edukondalu
3) Syed Jeelani
4) Vutukuri Mallikarjunarao
5) Mudisetty Syamala
6) Syed Khasim Bi
7) Thanda Basha
8) Galam Audemma
9) Kommera Pitchamma
10) Galib Khasim
11) Shaik Syda
12) Gowd Siva
13) Syed Boda
14) Shaik Nagula
15) Thanda Jaithen
16) Chirumamilla Koteswara Rao
17) Thanda Meerabi
18) Shaik Hassain
19) Karanam Seetharamaiah
20) Syed Shajeer
21) Palla Sankara Rao
22) Syed Khadar
23) Takkellapati Adinarayana
24) Nallabothula KOtaiah
25) Syed Julavuddin
26) Dareddy Prabhakara Reddy
27) Pattan Nazeer
28) Bodulla Peddavali
29) Rajula Nageswara Rao
30) Shaik Rameeza
31) Kumari @ KUmari Mastrey
32) Shaik Makkavali
33) Shaik Daba Saheb
34) Ballari Mukkamli
35) Cheethirala Koteswara Rao
36) Pottumurthi Pullarao
37) Thanda Saida
38) Moodisetty VeeraNagamalleswara Rao
39) Kotha Rambabu
40) Thanda Subhani
41) Yadavarapu Venkateswarlu
42) Kurra Sreenu
43) Itlapuram Subhani
44) Banavathu Hasaiah Nayak
45) Gangavarapu VEnugopalarao
46) Syed Basha
47) Nallabothula Gangaiah
48) Madiri Anjaiah
49) Dhullipalla Sreenu
50) Chirumamilla Narayana
51) Vasantha Koteswari
52) Panugluri Satyanarayana
53) Panguluri Chinna Ramarao
54) Garlapati Syda
55) Vajrala Venkateswara Reddy
56) Patibandla Venkateswarlu
57) Potla Ramesh
58) Potla Hanumamma
59) Nannu Baaji
60) Shaik Haneef
61) Charapati Masthan vali
62) Mothad Kasmur Vali
63) Mynampadu Syda (Gadda Bujji)
64) Syed Mohammad (Pitla)
65) Syed Khaleel
66) Ghudu Basha
67) Hazari Dariya Vali
68) Shaik Siralu Dariyavali
69) Budan Khasim
70) Syed Chinna Khaja (Raju)
71) Ghudu Khaja
72) Nannu Shamshuddin
73) Nayab Nasar vali

..... Respondents

పై నెంబరు ఇ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్‌పై ఐ.పి. దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరియున్నాడు. సదరు ఐ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ కానీ, ఇంకా ఇతరులకు ఎవరికైనా ఐ.పి. దావా విషయం తెలిసి ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టువారి యెదుట ది. 15-4-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు (రెస్పాండెంట్లు) గానీ, మీ న్యాయవాది గాని హాజరు కాబడి మీ ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 15-4-2024
ఉదయం 10-30 గం.లకు
నరసరావుపేట.

సింధుకూరి శ్రీనివాసరావు,
ఎస్‌కె.అఫిజున్నీసా,
ఎం.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ : 9440219852.



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	94,798
మిర్చి ఎగుమతి	:	1,05,868
మిర్చి నిల్వ	:	74,412

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 18,000
నెం.5	9,000 - 13,000
273	9,000 - 12,000
341	8,000 - 16,000
4884	9,500 - 15,000
నాన్ ఏసి	
తేజ	8,000 - 19,000
బడిగి	9,000 -15,500
దేవనూరు డీలక్స్	8,000 -16,500
తాలుకాయలు	5,000 - 11,500

మహా రాజశ్రీ తెనాలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S .413/2023

బిట్వీన్.
కంకణాల శ్రీనివాస్ రావు @ శ్రీనివాస్ .... వాది
షేక్ అల్లాఉద్దీన్ @ అల్లా భక్షు ....ప్రతివాది
S/o మస్తాన్, డోర్ నెంబర్: 2-31-36/G, నేషనల్ క్లబ్ రోడ్,నందులపేట, తెనాలి, గుంటూరు డిస్ట్రిక్ట్

పై నెంబరులో వాది మీపై సదరు కోర్టులో ప్రొనోట్ బాకీ వసూలు చేయుట కొరకు దావా దాఖలు చేసియున్నందున. మీ హాజరు నిమిత్తం. ది 19-04-2024 న తేదికి వాయిదా వేసియున్నారు సదరు వాయిదా రోజున ఉధయం గం 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ మీ తరుపు న్యాయవాది ద్వారా గానీ, శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరొక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా ::: 19-04-2024.

సోలా శంకర్
వాదితరపు అడ్వకేట్, తెనాలి,
సెల్ నెంబర్ : 93468 30824

దావా సమను
మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 997/2023

Between
నంది వసంతలక్ష్మి .... వాది
మరియు
నంది చంద్రశేఖర్ వగైరాలు .... ప్రతివాదులు

To
D1) నంది చంద్రశేఖర్, S/o సుబ్బారావు
D2) నంది పద్మావతి, W/o సుబ్బారావు

పై వారి ఇద్దరి నివాసం :
డోర్ నెంబర్ 26-38-96/2, హనుమాన్‌నగర్, 6/2 లైన్, గుంటూరు పోస్టు మరియు జిల్లా.

పై నెంబర్ గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా తేదీ : 29-04-2024 న ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 29-04-2024

ఇట్లు
P.S.V. సత్యనారాయణరెడ్డి
అంగలకుర్తి కోటేశ్వరరావు
B. ఝాన్సీ
వాది తరపు న్యాయవాదులు, ఒంగోలు
సెల్ : 9390411081, 7993932981



శివనాగేశ్వరరావును సత్కరిస్తున్న లక్ష్మణరావు, తదితరులు

ఆదర్శ ఉపాధ్యాయులు శివనాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

రాయపాటి శివనాగేశ్వరరావు ఆదర్శ ఉపాధ్యాయుడు అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శివనాగేశ్వరరావు పదవీ విర మణ జెవివి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శివ నాగేశ్వరరావు గైడ్‌గా ఉన్న సైన్స్ ఎగ్జిబిట్స్ ఐదుసార్లు రాష్ట్రస్థాయికి, రెండుసార్లు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాయన్నారు. జపాన్ సైన్స్ ఫెయిర్‌కు కూడా రెండు సార్లు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులకు తేలికగా అర్థమయ్యే విధంగా సైన్స్ ప్రయోగాలు చేసి, వాటిని లిటిల్ సైన్స్ ఎక్స్‌పర్మెంట్స్ అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా దాదాపు 4 లక్షల మంది సబ్‌స్క్రైబర్లకు విజ్ఞానాన్ని అందిస్తున్నా రన్నారు. శివనాగేశ్వరరావును సత్కరించిన వారిలో జెవివి నాయకులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, జి.వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్, హెచ్‌ఎం వీర ప్పయ్య, జి.శ్రీనివాసరావు, కుర్రా శ్రీనివాసరావు, ఎంఇఒ కె.విజయ్‌భాస్కర్, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు పాల్గొన్నారు.

మద్యం బాటిల్స్ స్వాధీనం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంతర్ జిల్లా సరిహద్దు పోలీస్ తనకి కేంద్రం వద్ద. ద్విచక్ర వాహ నంపై ఇనగల్లు కి చెందిన అన్న లదాసు



పేతురు మద్యం బాటిల్స్ రవాణా చేస్తుండగా ఎఎస్ ఐ శ్రీనివాసరావు వాహనాన్ని తనిఖీ చేయగా అతని వద్ద గల 10 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాహన తనిఖీలు

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్, కొత్త హాలు సెంటర్‌లో వాహనాలను పట్టణ ఎస్ఐ అరుణరెడ్డి తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు ప్రభావాన్ని తగ్గించటానికి, నగదు అక్రమరవాణా అడ్డు కోవ టానికి ఈ తనిఖీలు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. నగదుతోబాటు మద్యం కూడా అక్రమ రవాణా జరగచ్చొని, అందుకే తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.112/2016

ఉల్లి హనుమంతరావు .... వాది
Vs
ఉల్లి కోటయ్య మరియు వగైరాలు ... ప్రతివాదులు
నోటీసు

To,
D13) ఉల్లి నాగసుబ్బులు ,భర్త ఆంజనేయులు తూర్పు బజారు, D.No.9-146, గోరంట్ల, గుంటూరు.
D16) గంపాల రేకుంతల, భర్త రాఘవేంద్ర తూర్పు బజారు, D.No.9-146, గోరంట్ల, గుంటూరు

పై దావాలో మీరు 6వ ప్రతివాదికి వారసులు అయినందున మీకు దావాలో నోటీసు నిమిత్తం ఈదావాను తేదీ : 30-04-2024న వాయిదా వేసినారు. కాబట్టి మీరు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని పై కోర్టులో తేదీ:30-04-2024 దిన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ యొక్క వాదనలు దాఖలు లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది: 30-04-2024 ఇట్లు
మల్లెల పట్టాభిరామిరెడ్డి
వాది తరుపు న్యాయవాది,
దరిశి ప్రకాశం జిల్లా.
సెల్:8465092935

మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. 421/2022 in O.S. 480/2020

బిట్వీన్
Pula Nagaraju .... పిటీషనర్ / వాది
ఎదిరి
Chavali Valeswara Rao (died) and others ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R2 : Chavali Malathi, W/o late Valeswara Rao,
R3 : Chavali Brahmadatha. S/o Late Valeswara Rao,
R4 : Chavali Manikanta, S/o Late Valeswara Rao,
R5 : Chavali Lakshmi Tirupathamma, D/o Late Valeswara Rao,
All are R/o chavali Village, Post, Vemuru Mandal.

పై నెంబరు దావాలో I.A. 421/2022 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 2-5-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 2-5-2024

ఆర్.సుబ్బారావు,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98858 25675.

కొండూరు వెంకటేశ్వరరావు చిత్రపటం ఆవిష్కరణ



మాట్లాడుతున్న జస్టిస్ కృష్ణమోహన్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, పూర్వ రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి కొండూరి వెంకటేశ్వరరావు చిత్రపట ఆవిష్కరణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ శుక్రవారం ఆవిష్కరించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఒక న్యాయవాది ఎలా ఉండాలి, ఒక న్యాయమూర్తి ఎలా ఉండాలనే విషయాన్ని కొండూరు వెంకటేశ్వరరావును చూసి జూనియర్ న్యాయవాదులు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వైవిఎస్‌బిజి పార్థసారధి, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకటరెడ్డి, సీనియర్ న్యాయవాది చంద్రమౌళేశ్వరరావు, కొండూరు వెంకటేశ్వరరావు వద్ద జూనియర్‌గా పనిచేసిన ఎస్.వై.ఏడుకొండలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: TENALI
I.A.No.601/2023 and I.A.No.602/2023 and I.A.No.625/2023 in I.A.No.600/2019 in O.S.NO.60/2017

1. Kesani Koteswara Rao (died) And others
... Petitioners/ plaintiffs
and
1. Murala Saileela and others
....Respondents

R2. Parisa Ademma
R4. Konnangi Atchamma
R5. Medisetty Baby Rani
W/o Medisetty Srinivasa Rao,
Aged about 32 years, Hindu, House wife,
R/o Navvuluru village, Tadepalli mandal,
Guntur District.

ఈ పై నెంబరు దావా దావాలోని పిటిషన్లలో ప్రతివాదులు 2, 4 మరియు 5 అయిన మీకు అనేక పర్యాయాలు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటనకు ఆర్డర్ వేస్తూ మీ యొక్క హజరు నిమిత్తము **ది.15.04.2024** కి వాయిదా వేసివున్నారు. కావున ఆరోజు ఉదయం **గం.10.30** లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని, హజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీకు పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియ పరచడమైనది.

వాయిదా : 15.04.2024.

పిటీషనర్స్ తరపు న్యాయవాది
Maddi Mallikarjuna Rao,
Advocate, Tenali.
సెల్ : 9849409141

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. 15/2022 in O.S. No. 269/2021

Between :
Yarru Krishna Kumari .... D.H.R.
Vs
Ganipisetti Venkata Subba Rao ... J.D.R.

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్తిరాస్తిని పై కోర్టువారిచే ది. 6-5-2024వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Kollipara Sub District, Athota Gram Panchayat, Athota Village, D.No. 305/3 and 305/4 an extent of 175.3/4 Sq. yards equivalent to 147 Sq. mts along with RCC daba house in an extent of 1000 Sq. feet in Door No. 4-170, within the following boundaries :
East : Panchayat Road 29 Feet
South : Ganipisetti Babu Rao's Property 57 Feet
West : Ganipisetti Dhana Lakshmi's Godams 28 Feet
North : Joint Bazar 56 Feet.
DHR Value Rs. 8,00,000/-
Amina Value Rs. 10,00,000/-
Sale Date : 6-5-2024
Further HG : 13-5-2024
నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

Chandu Venkateswara Rao,
Advocate for DHR
Tenali. Cell : 9440852446.

నేడు తుమ్మలపాలెం అమరుల స్మారక సభ

తుమ్మలపాలెంలో జరుగుతున్న అమరవీరుల స్మారక సభకు అనేక ప్రత్యేకతలున్నాయి. 27 మంది అమరవీరుల స్మారక కట్టడాలు ఒకేచోట ఉండడం, ఈ ప్రాంతంలో పని చేస్తున్న కమ్యూనిస్టు గ్రూపులన్నీ ఐక్యంగా సభ జరపడం ఏడు దశాబ్ధాలుగా నిరాటంకంగా జరిగే సభలు కావడం దీని ప్రత్యేకత. 1950 ఏప్రిల్ 13వ తేది కలకత్తా - మద్రాసు గ్రాండ్‌ట్రంక్ రోడ్ పక్కగా తుమ్మలపాలెం వద్ద ఆళ్ల వెంకయ్య (వేలూరు), దండా అంకమ్మ (వేలూరు), బండారు వెంకటప్పయ్య (వేలూరు), కట్టా దామోదరం (వేలూరు), దావల గంగయ్య (యద్దనపూడి) మూకిరి మోషే (పురుషోత్తపట్నం) అనే అరుగురు వీరుల్ని పట్టుకొని కాల్చి చంపి ఎందురు కాల్పుల కథ అల్లారు. వీరితోపాటు ఆ రోజుల్లో తెలంగాణ రైతాంగ పోరాటానికి దన్నుగాను, స్థానిక సమస్యలపై భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో చంపబడ్డ దండా నారాయణస్వామి (గోరంట్లవారిపాలెం), పిల్లి అంకమ్మ (చిలకలూరిపేట), కొండ్రగుంట రాములు (వేలూరు), మామిడాల సుబ్బారావు (జొన్నలగడ్డ), కాకాని రాంచంద్రయ్య (లింగారావుపాలెం) ఏనుగుపాలెం కోటయ్య (ఏనుగుపాలెం), నెలకుదుటి సత్యనారాయణ (దొండపాడు), తల్లం శ్రీమన్నారాయాణ (దొండపాడు), కోనేటి బ్రహ్మయ్య (యడ్లపాడు), గడ్డం మోషే (వేలూరు) స్మారకార్థం మొత్తం 17 మంది పేర్లతోనూ ఇక్కడ స్మారక



కట్టడాలు నిర్మించబడ్డాయి.

1952 ఏప్రిల్ 13న జరిగిన తొలి ఆవిష్కరణ సభలో కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చండ్ర రాజేశ్వరరావు, కొల్లా వెంకయ్య, ఎంబి సుబ్రమణ్యం, కరణం రంగారావు తదితరులు పాల్గొన్నారు. నాటి నుండి క్రమం తప్పకుండా జరుగుతున్న ఈ స్మారక సభలో రాష్ట్ర, జాతీయ కమ్యూనిస్టు పార్టీ అగ్రగనేలంతా ఏదో ఒక సంవత్సరం పాల్గొన్నారు. 1973లో జిల్లాలో చనిపోయిన నక్సల్స్ అమరవీరుల జ్ఞాపకంగా వారొక స్థూపం నిర్మించారు. ఆ తర్వాత సంవత్సరం జరిగిన ఘర్షణలో ఒక నక్సల్ కార్యకర్త చనిపోవడంలో మళ్లీ సభ నిర్వహణ ఆగిపోయింది.

క్రమక్రమంగా స్తూపాలు శిథిలావస్థకు చేరుకోవటం, స్థలం ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఏర్పడడంతో ఉద్యమ శ్రేయోభిలాషులు చెరుకూరి సత్యనారాయణ, చిలుకూరి భరతుడు తదితరులు స్థానిక సిపిఎం సహకారంతో వీటిని పున:నిర్మించటమేగాక 1997 నుండి అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా సభలు నిర్వహిస్తున్నాయి. దీనికోసం చెరుకూరి సత్యనారాయణ కన్వీనర్‌గా ఒక ట్రస్టు రిజిస్టర్ చేయబడి, రోడ్డు విస్తరణతో సగం స్థలం కోల్పోయినా కట్టడాల్ని, స్థలాన్ని కాపాడుకొని అభివృద్ధి చేసి 1997 నుండి ఈనాటి వరకు ఐక్య వేదికగా సభా నిర్వహణ జరుగుతోంది. ఈ క్రమంలో శనివారం జరిగే సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ నాయకులు మన్నవ హరిప్రసాద్, ఎంసిపిఐ నాయకులు ఎం.వెంకటరెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తారు.

- చెరుకూరి సత్యనారాయణ

ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



నాగంజలి

ప్రజాశక్తి - వినుకొండ : ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ బైసిపిలో డి.నాగంజలి 1000 మార్కులకు గాను 880 మార్కులు, ఎంఎల్‌టిలో కోట స్వాతి నిహారిక 929 మార్కులు సాధించి కాలేజీ టాపర్స్‌గా నిలిచారు. సీనియర్ ఇంటర్ జనరల్ సబ్జక్ట్స్‌లో 91 ఒక్క మంది పరీక్షకు హాజరు కాగా 41 మంది, ఒకేషనల్ కోర్సులు 77 మంది పరీక్షకు హాజరు కాగా 55 మంది ఉత్తీర్ణత సాధించారరు. వీరిని ప్రిన్సిపల్ టి.ప్రభాకర్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

మండలంలో ద్వితీయ స్థానంలో బిషప్ భాగ్యయ్య అండ్ జాన్‌క్రిస్టినా కాలేజీ



దేవర్షిణి

ప్రజాశక్తి - కారంపూడి : ఇంటర్ ఫలితాల్లో కారంపూడిలోని బిషప్ భాగ్యయ్య అండ్ జాన్ క్రిస్టినా జూనియర్ కాలేజీ మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. కాలేజీకి చెందిన ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మల్లవరపు దేవర్షిణి 932 మార్కులతో ప్రథమస్థానం సాధించగా మొదటి సంవత్సరంలో షేక్ యాస్మిన్ 430 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ ఫాదర్ నరిశెట్టి ఆంటోని బాల, ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. తమ కాలేజీ నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 23 మంది పరీక్షలకు హాజరవ్వగా 16 మంది ఉత్తీర్ణత సాధించారని, ప్రథమ సంవత్సరంలో 17 మంది పరీక్షలకు హాజరుకాగా 10 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. విద్యార్థులను ఆంటోని బాల, జ్యోతి అధ్యాపకులు అభినందించారు.



కృష్ణవేణి విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి - వినుకొండ: ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి కాలేజీ విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ ఎంవి ఆంజనేయులు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.కె జహీన 1000 మార్కులకు గాను 989 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, జె.కావ్య 988 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించారన్నారు. బైపీసీలో ఆర్.నవీన బ్లేస్సి 972, పి.శ్రీవతి 971 మార్కులు సాధించగా సిఇసిలో ఎం.తిరుపతిరావు 953 మార్కులతో పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో జి.నరేంద్ర 470 మార్కులకు గాను 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్, ఎ.ఎన్.వి ప్రజ్ఞ 462 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. బైపీసీలో బి.నాగ తేజశ్రీ 440 మార్కులకు గాను 429 మార్కులతో పట్టణంలోనే ప్రథమ స్థానం సాధించగా ఎస్.కె ఎం.కరిష్మా 419 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. సిఇసిలో ఎస్.శ్రీలక్ష్మి 500 మార్కులకు 475లతో పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, కె.హారిక 473 మార్కులు సాధించినట్లు వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు కళాశాల డైరెక్టర్లు బి.లింగారావు, బి.మల్లికార్జునరావు, కె.సాయికుమార్ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పిడుగురాళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో రొంపిచర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రొంపిచర్ల, మర్రిచెట్టుపాలెం, బుచ్చిపాపన్నపాలెం, సుబ్బయ్యపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వ్యవసాయ విద్యుత్ శనివారం అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు ఇస్తామని తెలిపారు.



హుస్సేన్ సాహెబ్ కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ

చంద్రబాబు అరెస్టు సమయంలో గుండెపోటుతో మృతి చెందిన వారిని పరామర్శిస్తామంటూ నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా శుక్రవారం బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు వచ్చారు. మృతి చెందిన టిడిపి అభిమాని షేక్ హుస్సేన్ సాహెబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోందని, రాష్ట్రాన్ని గంజాయికి కేంద్రంగా చేసి యువతను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలతో గందరగోళ పరిస్థితులు కల్పించారన్నారు. మూడు రాజధానులలంటూ ఉన్న రాజధానిని నష్టపరిచి రైతులను కష్టపెట్టారని, యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. హైకోర్టు తప్ప అన్ని ఆస్తులను తాకట్టుపెట్టి దోచుకున్న ఈ ప్రభుత్వం ప్రజల సొంత ఆస్తులను లాక్కునే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని, ఎన్‌డిఎ కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



రంగస్థల కళలకు పూర్వవైభవం కోసం 'వేదిక'

కొత్తవారిని ప్రోత్సహించేందుకు ఏడు పరిషత్తులు కలిసి ఉమ్మడిగా కృషి

ప్రజాశక్తి - యడ్లపాడు

'వేదిక' తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం ద్వారా ఏడు కళాపరిషత్‌లు ఒకేమాట.. ఒకేబాటగా కొనసాగుతాయని సంస్థ చైర్మన్ డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు చెప్పారు. రంగస్థల కళలకు పూర్వవైభవాన్ని తెచ్చేందుకు ఏర్పడిన వేదిక సభ్యుల్ని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయితల్ని ప్రోత్సహించడం, కొత్త దర్శకులను అందించడం, నూతన కళాకారుల్ని తయారు చేయడం, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించే రచనల్ని ప్రేక్షకులకు చేరువచేసి రంగస్థలానికి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు వేదిక కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 7 కళాపరిషత్‌ల కలయితో అణగారుతున్న నాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు సమైక్యంగా ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కొండవీటి కళాపరిషత్, పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ పరిషత్, ఎన్టీఆర్ కళాపరిషత్, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్, శ్రీకారం రోటరీ కళాపరిషత్, లలిత కళానికేతన్, శ్రీకళానికేతన్ సమిష్టగా పోటీల నిర్వహణకు ప్రణాళిక చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, డిప్యూటీ చైర్మన్ చిట్టినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి జేవీ మోహన్‌రావు, కార్యదర్శి కట్టా శ్రీహరిరావు, కోశాధికారి జి.పాండు రంగారావు, సంయుక్త కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావులను వేదిక చైర్మన్ డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు సత్కరించారు.

ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి - మాచర్ల



ఇంటర్ ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి జూనియర్ కళాశాల అన్ని గ్రూపుల్లో టౌన్ ఫస్ట్‌గా ప్రభంజనం సృష్టించిందని ప్రిన్సిపాల్ వై.వెంకట్రామయ్య అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో మాచర్ల పట్టణ, నియోకవర్గ చరిత్రలో రెండు దశాబ్దాలకు పైగా మునుపెన్నడూ లేని విధంగా 986 మార్కులతో స్టేట్ ర్యాంకుతో డి.వైష్ణవి నూతన చరిత్ర లిఖించినట్లు చెప్పారు. బైపీసీలో బంగా సంతోష్వర్మ 955 మార్కులు, సీఈసీలో ఎస్కే సమీరాబాషా 904 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నిలిచారని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో షేక్ షాహీనా 460 మార్కులు, షేక్ సమీర్ 459 మార్కులు, బైపీసీలో యజ్ఞల సౌమ్య 417 మార్కులు, సీఈసీలో షేక్ నాగుల్మీరా 451 మార్కులు, షేక్ మెహతాజ్ 450 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానం సాధించారని వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీకాకతీయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెదకూరపాడు



లక్ష్మీప్రసన్న

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ లలితబాబు, ప్రిన్సిపల్ అశోక్ చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రాజవరపు లక్ష్మీప్రసన్న 1000 మార్కులకు గాను 974 మార్కులు, సుప్రియ 952 మార్కులు, డిడ్ల హెప్సీ 951 మార్కులు, కుక్కమళ్ల పవిత్ర 938 మార్కులు సాధించగా బైపీసీలో మువ్వా శిరీష 910 మార్కులు, సీఈసీలో 900 పైగా మార్కులు తమ విద్యార్థులు సాధించారని వివరించారు. మొదటి సంవత్సరం సంవత్సరం ఎంపీసీలో వేదులాపురపు నందిని 470 మార్కులు గాను 454 మార్కులు, షేక్ హుస్సేన్‌బి 447 మార్కులు, బైబీసీలో బెల్లంకొండ నవ్య 423 మార్కులు, సీఈసీలో దొడ్డి విజయకీర్తి 452 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి

దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపి, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి
సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహుముఖ రూపాల్లో ప్రచారం, సమావేశాలు

ప్రజాశక్తి - తాడేపల్లి, తాడేపల్లి రూరల్, మంగళగిరి, మంగళగిరి రూరల్

'ఇండియా' బ్లాక్ తరుపున గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి అసెంబ్లీ స్థానం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం బహుముఖ రూపాల్లో ప్రచారం, సమావేశాలు నిర్వహించారు. ప్రచారంలో మద్దతుగా వివిధ సంఘాలు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా తాడేపల్లి పట్టణం ఉండవల్లి, అమరారెడ్డి నగర్‌లో చేపట్టిన ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి, దానితో జత కట్టిన వైసిపి, టిడిపి, జనసేన వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మతోన్మాదులతో జత కట్టిన వారిని, డబ్బు అహంకారంతో విర్రవీగే వారిని ఓడించాలన్నారు. భూ మాఫియాలు, ఇసుక దందాలు చేసే వారికి గుణపాఠం నేర్పాలన్నారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న నల్ల చట్టాలకు, ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి పోరాడుతుంది కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పట్టని నాయకులను ఇంటికి సాగనంపాలని, నిత్యం ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో నాయకులు ఎం.రవి, వి.వెంకటేశ్వరరావు, ఇ.రామారావు, ఎస్ ఇమ్మానియేల్ రాజు, కె.జగదీశ్వర్‌రెడ్డి, వి.పార్థసారథి టి.బక్కిరెడ్డి, పి.గాంధీ, మస్తాన్‌రావు, ఎస్.వెంకటనారాయణ, టి.శివయ్య, ఎం.సాంబశివరావు, ఒ.శాంతి, రమేష్, శ్రీనివాసరావు, కుమార్, సాలిక రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు. కెఎల్ రావు కాలనీలో సిపిఎం విస్తృత సమావేశం నిర్వహించగా నాయకులు డి.శ్రీనివాసకుమారి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా నిత్యావసరాల ధరలు పెరిగాయన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. రన్నింగ్ రూమ్ సెంటర్, పోతురాజు స్వామి గుడి, వడ్డెరపాలెం తదితర ప్రాంతాల్లో సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. వి.దుర్గారావు, వి.సామ్యేలు, కె.మేరి, దర్శనపు విజయ్, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు. సీతానగరంలో సిపిఐ నాయకులు శీలం శ్యామ్ అధ్యక్షతన సిపిఐ సీతానగరం విస్తృత సమావేశం జరిగింది. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కొండపోరంబోకు ప్రాంతాలలో నివాసముంటున్న వారికి ఉన్నచోటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, సీతానగరం తదితర ప్రాంతాల ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించాలని కోరారు.

తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని కెబి భవన్‌లో సిపిఎం ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం కె.సాంబశివరావు అధ్యక్షతన జరిగింది.జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశానికి పెను ప్రమాదంగా మారిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు 90 శాతం బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బంది పెడుతూ, అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెడుతుందని విమర్శించారు. దేశ సంపదను నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఇప్పటికే కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెట్టిందని, బిజెపి నుండి దేశాన్ని రక్షించుకునేందుకు వామపక్ష, ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజా ఉద్యమాలలోనూ పనిచేస్తున్న వారి పైన, ముస్లిమ్ మైనార్టీ, క్రిస్టియన్లు, దళితుల పైన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దుర్మార్గంగా దాడులు చేస్తున్నారని, మోడీ సిఎంగ ఉన్నప్పుడు గుజరాత్‌లో ముస్లింల పైన, ఇటీవల మణిపూర్లో మహిళల పైన దాడులు చేయించారని గుర్తు చేశారు. ఎన్నికల బాండ్ల విషయంలో బిజెపి పెద్ద కుంభకోణం చేసిందని, అవినీతి మరకలేని ఏకైక పార్టీ సిపిఎం అని చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకున్నా, పోలవరానికి నిధులు కేటాయించకున్న టిడిపి, వైసిపి పార్టీలు నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. అదేవిధంగా పార్లమెంటులో సిఎఎ చట్టం తీసుకువస్తే, వైసిపి, టిడిపి పార్టీలు తమ మద్దతు మతోన్మాద బిజెపికి ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంగళగిరి ఎమ్మెల్యేగా జొన్న శివశంకరరావును గెలిపించాలని కోరారు. నాయకులు బి.ముత్యాలరావు, డి.వెంకటరెడ్డి, కె.శివరామకష్ణయ్య, కె.వెంకటేశ్వరరావు, ఎం.పాములు, ఎన్.వి రాజ్, ఎ.రామారావు, కె.యశోద, కె.స్వాతి, పి.భార్గవ్, జె.రాంబాబు, డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు. మంగళగిరి పట్టణంలోని కుప్పురావు కాలనీలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడారు. ఉపాధ్యక్షులు డి.రామారావు, నాయకులు ఎస్.నరసింహారావు పాల్గొన్నారు. మంగళగిరి మండలం కాజలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుల్ల సమర్పణ కుమార్, ఆర్ల వెంకట స్వామిని సిపిఎం నాయకులు కలిశారు. జొన్నా శివశంకర్ విజయం కోసం సహకరించాలని కోరారు. కలిసిన వారిలో అభ్యర్థితో పాటు నాయకులు ఇ.అప్పారావు, ఇ.ప్రతాపరెడ్డి, ఎ.సాంబిరెడ్డి, టి.ప్రసాద్‌రెడ్డి, బి.సత్యనారాయణరెడ్డి ఉన్నారు.



వడ్డేశ్వరంలో మాట్లాడుతున్న పాశం రామారావు



నిడమర్రు ప్రచారంలో జొన్నా శివశంకరరావు తదితరులు



చేనేత కార్మికులతో మాట్లాడుతున్న బాలకృష్ణ తదితరులు



నులకపేట ప్రచారంలో జొన్నా శివశంకరరావు, ఎం రవి, ఓ శాంతి తదితరులు

ఇంటర్ వృత్తి విద్యలో సెయింట్ పాల్స్ ప్రభంజనం

ప్రజాశక్తి-తెనాలి





ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో స్థానిక నాజరుపేట సెయింట్ పాల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాల ప్రిన్సిపల్ ఎంఎ లింకన్‌బాబు, కరస్పాండెంట్ ఆర్.షీలా సుజని వెల్లడించిన వివరాల ప్రకారం మొదటి సంవత్సరం డైరీయింగ్ కోర్సులో 500 మార్కులకు డి.హేమియా 458, నర్సింగ్ కోర్సులో ఎం.కీర్తి 445, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో పి.శిరీష 416, సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు డెరీయింగ్ కోర్సులో ఎం.మమత 914, నర్సింగ్ కోర్సులో పి.సావిత్రి 875, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో బి.వాసంతి 816 సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సెక్రటరీ కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌తో పాటు అకడమిక్ సలహాదారు డాక్టర్ స్వేచ్ఛ, ఎం.కీర్తి అబ్రహాం, అధ్యాపకులు అబినందించారు.

రేపు మంగళగిరిలో సిఎఎపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో 14వ తేదీ ఉదయం 10 గంటలకు మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్లోని అంజుమన్ షాది ఖానాలో సిఎఎ పై అవగాహన సదస్సు జరుగుతుందని ఆవాజ్ కమిటీ మంగళగిరి పట్టణ కన్వీనర్ షేక్ జానీ భాష శుక్రవారం తెలిపారు. సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఏ చిష్టి, ఎంపిజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి యూసుఫ్, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

చినకాకాని విద్యార్థిని తేజశ్రీ ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి



మంగళగిరి శ్రీ విష్ణు జూనియర్ కాలేజీలో ఇంటర్(ఎంపీసీ) ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న చినకాకాని కి చెందిన ధూళిపూడి తేజశ్రీ ఇంటర్ ఫలితాల్లో 971 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా తేజశ్రీను అకాడమీ యాజమాన్యం, పలువురు గ్రామస్తులు అభినందించారు. కాగా తేజశ్రీ తండ్రి ధూళిపూడి సత్యనారాయణ (మెకానిక్ సత్యం) బైకులు రిపేర్ చేసుకుంటూ తమ కూతురు ను చదివిస్తున్నారు.



వివేకా జూనియర్ కళాశాల విజయ భేరి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో పొన్నూరు వివేక జూనియర్ కాలేజి తన ప్రత్యేకతను చాటుకుంది రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించింది. సీనియర్ ఇంటర్ ఫలితాలలో కొప్పాక. శ్రీ హాసిని 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకు కైవసం చేసుకుంది, సీనియర్ ఇంటర్ లో మొత్తం 213 మంది హాజరు కాగా 54 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించటం విశేషం. ఇందులో 980 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది కుమారి కొల్లిపర శ్రీ వైష్ణవి 988 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ లో మొత్తం 203 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 400 పైగా సాధించిన విద్యార్థులు 51 మంది 450 పైగా సాధించిన విద్యార్థులు 15 మంది అందులో పఠాన్ కబీర్ ఖాన్ 464 మరియు జి. దుర్గా ప్రసాద్ కు 464 మార్కులు సాంధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. కళాశాల డైరెక్టర్ యు. సుకుమార్ బాబు విద్యార్థులను, అద్యాపకులను అభినందించారు.

నిర్మల జూనియర్ కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి - మంగళగిరి



గౌమిక



సాయి బాలాజీ

మంగళగిరి పట్టణంలో గల నిర్మల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సాధించి నట్లుగా కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వివి ప్రసాద్ శుక్రవారం తెలిపారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా నిర్మల జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కుల సాధించినట్లుగా తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్లో కె సాలెంరాజు 968 మార్కులు, బి యాకోబ్ 956, సీనియర్ బైపీసీలో ఏ గాయత్రీ దేవి 955, షేక్ మక్తుంబి 952, సీనియర్ సిఇసిలో ఆర్ జ్ఞాన శ్రయ 943, ఎంఇసిలో ఆర్ వెంకట ఆదినారాయణ 940 మార్కులు సాధించారు. జూనియం ఇంటర్‌లో ఎంపీస లో ఎం రామ్ తులసి 470 మార్కులకు 458, బైపీస లో వి దిలీప్ కుమార్ 405, సీఈసీ లో గాయత్రి నాగ జయ 472 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అన్ని గ్రూపుల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డి శ్రీనివాస్, డైరెక్టర్ వివి శ్రీకాంత్ అభినందించారు.

టాపర్లకు అభినందనలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



ఎ. హరిన్



రజియా



దివ్యశ్రీ

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థినులు శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఇంటర్ లో మొత్తం 21 మంది విద్యార్థులు హాజరవగా 17, ఎంపీసీ 14, బైపీసీ ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను 427 మార్కులను ఆర్ శ్రీవల్లి టాపర్‌గా నిలిచింది. జూనియర్ ఇంటర్ బైపీసీ టాపర్‌గా 379 మార్కులతో ఎం దివ్యశ్రీ నిలిచింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో మొత్తం 18 మంది విద్యార్థులు హాజరవ్వగా, 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థిని ఎస్.కె రజియా 797 మార్కులతో టాపర్‌గా నిలిచింది. బైపిసి విద్యార్థిని ఎ. హరిన్ 861 మార్కులతో టాపర్ గా నిలిచింది. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు, ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, రామచంద్రారెడ్డి, అరుణ తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉత్తీర్ణులైన ఇంటర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వైష్ణవి కళాశాల జయకేతనం

ప్రజాశక్తి-తెనాలి







రాజేశ్వరి, లాలూప్రసాద్, శ్రీనివాసరావు

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థు లు ఇంటర్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. కళాశాల కరస్పాండెంట్ పాటిబండ్ల శ్రీనివాసరావు వెల్లడించిన వివరాల ప్రకారం జూనియర్ ఎంపిసి విభాగంలో 470కి 461 మార్కులు, మరో 28 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. అలాగే జూనియర్ బైపిసి విభాగంలో 440కి ఎం.లాలు ప్రసాద్ 431మార్కులు, సిఈసిలో 500 మార్కులకు డి.రాంచరణ్ 453, కె.శ్రీరామ్ 452 మార్కులు సాదించారు. అలాగే సీనియర్ ఎంపిసి విభాగలో 1000 మార్కులకు ఎ.శ్రీనివాసరావు 981 మార్కులు, మరో 48 మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.



బిందుశ్రీ



జాహ్నవి



నవీన్



రాహుల్

అత్యధిక మార్కులు సాధించిన పిఎఎస్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ఇంటర్ ఫలితాల్లో పెదనందిపాడు పిఎఎస్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని సీనియర్ ఇంటర్ ఎంపిసిలో యలవర్తి జాహ్నవి 93శాతం, కె బిందుశ్రీ89, జూనియర్ ఇంటర్‌లో బి నవీన్ 94, రుద్ర పాటి రాహుల్ 90, దాసరి దయాసాగర్ 90, సిఇసిలో వరగాని శేషుబాబు 87, వై సాంబ 86శాతం మార్కులు సాధించారు. సీనియర్ సిఇసిలో చేపర్తి కృష్ణవేణి 78, గద్దె అభిలాష్ 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినీ విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య, కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత ఎఎస్‌పి కాళహస్తి సత్యనారాయణ, కోశాధికారి లావు ఆదిశేషయ్య, పాలకవర్గ సభ్యులు మంద చలపతి రావు, నర్రాబాలకృష్ణ, నర్రా వీరయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ జి వీరరాఘవయ్య తదితరులు అభినందించారు.



మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

14న ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఈ నెల 14వ తేదీన జరగబోయే ముస్లిం మైనారిటీ నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. సత్తెనపల్లిలోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలపై, ముస్లిం మైనారిటీ నాయకులపై జరుగుతున్న దాడులు దౌర్జ న్యాలపై దీటుగా సమాధానం ఇవ్వాలని అన్నారు. సమా వేశంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మాబు , నియోజకవర్గ అధ్యక్షులు రాంబో బుడె, టిడిపి పార్ల మెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ పెదకరిముల్లా జానీ ఖాజావలి, జానీ బాబు పాల్గొన్నారు.

'మద్యపాన నిషేధం పేరిట లూటీ'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మద్యపాన నిషేధం పేరుతో జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటననలో తెలిపారు. మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలి పోతోందని, జగన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తున్నారని, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో వైసిపి అభ్యర్థులకు మద్యం అక్రమ సరఫరాకు ఎపి బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి ప్రణాళికలు రచించాంని ఆరోపించారు. వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

న్యాయవాదులకు ఇచ్చిన హామీ తుంగలో

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తుంగలో తొక్కారని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆనమోలు జయరాం విమర్శించారు. సత్తెనపల్లి ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయరాం మాట్లా డుతూ మాట్లాడుతూ గతంలో ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్ జగన్మోహన రెడ్డి న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.100 కోట్ల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఐదేళ్ళ పూర్తి అవుతున్నా కేవలం రూ.25 కోట్లు మాత్రమే ఇచ్చి మాట తప్పారని విమర్శించారు.

'ప్రజల కోసం పనిచేసే బొల్లాను గెలిపించండి'

ప్రజాశక్తి - వినుకొండ



నియోజవకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించి, ప్రజల కోసం నిత్యం పని చేసే బొల్లా బ్రహ్మనాయుడుని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిం చాలని బ్రహ్మనాయుడు భార్య, మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి, కుమార్తె మణికుమారి కోరారు. పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం వారు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎన్ఎస్‌పి కెనాల్ రోడ్డు నిర్మాణం, స్టేడియం నిర్మాణం, కొండపై ఘాట్ రోడ్డు, సింగర చెరువు అభివృద్ధి, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, నూతన పాఠశాల భవన నిర్మాణాలు వంటివి చేపట్టి వినుకొండను అభివృద్ధి చేశారని చెప్పారు. ఎమ్మెల్యేగా బ్రహ్మనాయుడును నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

ఇండియా వేదికతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఇండియా వేదికతోనే ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి మనుగడని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రాంతీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్డీఏ కూటమిలోకి లాక్కుంటున్నారని ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని శుక్రవారం విమర్శించారు. మండల పరిధిలోని ఉప్పలపాడు సిపిఐ కమిటీ సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, కార్పొరేట్ శక్తులకు భారీ రుణమాఫీలు చేస్తూ, నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులపై రుద్దుతున్నారని విమర్శించారు. ముస్లింల పౌరసత్వంపై ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాలను తీసుకువచ్చి మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం బిజెపి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్, వైజాగ్‌లో ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లకు తీసుకొచ్చారని తెలిపారు.

అధికారంలోకి రాకముందు జగన్ మద్యపాన నిషేధం చేస్తానని మాయ మాటలు చెప్పి,అధికారంలోకి వచ్చాక గవర్నమెంట్ షాపులు పెట్టి మరి మద్యం అమ్ముతున్నాడని, లిక్కర్ వ్యాపా రం ష్యూరిటీగా పెట్టి రూ.40 వేల కోట్లు అప్పులు తెచ్చాడని అన్నారు. రాష్ట్రంలో ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, ఒక్క నూతన పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని, రాష్ట్రాన్ని దివాళ తీయించారని విమర్శించారు. దేశంలో , రాష్ట్రంలో మార్పు తీసుకురావడానికి సిపిఐ పోరాడుతుందని, ఇందులో భాగమే ఇండియా వేదికగా ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. ఇండియా వేదిక చిలకలూరిపేట అభ్యర్థి ఎం.రాధాకృష్ణ ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఐ గ్రామ కార్యదర్శి బి.బ్రహ్మయ్య, నాయకులు బి . రామారావు,లాలూ, పి.శివకోటేశ్వరరావు, కె.రామారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుత్ను ఎఐవైఎఫ్ నాయకులు

కొనసాగుతున్న సవాళ్లు

- మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు హయాంలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీని శాంక్షన్ చేయించారా?
- నిరూపించని పక్షంలో రాజకీయాల నుంచి తప్పుకోవాలి
- యరపతినేనికి కాసు సవాల్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తనపై మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు చేసిన సవాల్‌ను స్వీకరిస్తానని , అలాగే, తాను కూడా యరపతినేనికి సవాల్ విసురుతున్నానని ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు హయాంలో శాంక్షన్ చేయించారని యరపతినేని అన్నారని, వాటిని ఆధారాలతో సహా నిరూపిస్తే రాజకీయాల నుంచి తాను తప్పుకుంటానని అన్నారు. 24 గంటల్లో నిరూపించక పోతే యరపతినేని రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారా అని సవాల్ చేశారు. ఎసి రూమ్ లో కూర్చుని ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్న యరపతినేనికి అభివృద్ధి అంటే ఎలా తెలుస్తుందని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ శాంక్షన్ అయింది, అనుమతులు తీసుకొచ్చింది వైసిపి ప్రభుత్వంలోనేని స్పష్టం చేశారు.

పిడుగురాళ్లను మున్సిపాలిటీగా చేసింది మార్చింది వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే అని అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారి చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి,కాసు కృష్ణారెడ్డి హయాంలోనే అని , గురజాలను,దాచేపల్లిని మున్సిపాలిటీలుగా చేసింది వైసిపి ప్రభుత్వంలోనే అని చెప్పారు. ప్రజల్లో మభ్యపెట్టేందుకు మాయమాటలు చెబుతున్న యరపతినేని, తన సవాల్‌ను స్వీకరించనిపక్షంలో వెంటనే రాజకీయాలనుంచి తప్పుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి గఫార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాసు మహేశ్‌రెడ్డి



వివరాలు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు

మొదటి విడత ఇవిఎం ర్యాండమనైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి ఎల్. శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొదటి విడత ఇవిఎం ర్యాండమనైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్లో పూర్తయినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ అన్నారు. ఇఎంఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం పకడ్బందీగా పూర్తయిందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా తొలుత పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి, అనంతరం జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండమైజేషన్ చేపట్టామన్నారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామని చెప్పారు.

ఉన్న ఒక్క బస్సు సర్వీస్‌నూ మళ్లించారు

- 'మేమంతా సిద్ధం'కు చిలకలూరిపేట పరిటాలవారిపాలెం ఆర్టీసీ బస్సు
- పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని 16 గ్రామాల మీదుగా వెళ్లే బస్సు ఇది
- ప్రయాణికులు, కూలీలకు ఇబ్బంది

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మూడు ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరగాల్సిన చిలకలూరిపేట-పెదనందిపాడు, చిలకలూరిపేట-పూనూరు రూట్లలో శుక్రవారం ఒక బస్సు సర్వీసును నడపగా, పల్నాడు, బాపట్ల రెండు జిల్లాల్లోని 16 గ్రామాలను కలుపుతూ తిరిగే ఒకే ఒక సర్వీస్ లేకుండా పోయింది. ఆయా సర్వీసులను శుక్రవారం గుంటూరులో జరిగిన 'మేమంతా సిద్ధం' సభకు మళ్లించారు. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లాల్సిన ప్రయాణికులు, పనుల కోసం వెళ్లే కూలీ లకు బస్సులు లేకపోవడం, దీనికితోడు ప్రత్యామ్నాయ ప్రయాణ సౌకర్యాలు లేని పరిస్థితి. పల్నాడు,బాపట్ల ఈ రెండు జిల్లాల్లోని నాలుగు మండలాలు చిలకలూరిపేట, మార్టూరు, బల్లికురవ, సంతనూతలపాడులలోని 16 గ్రామాలను కలుపుతూ చిలకలూరి పేట నుంచి వయా కుందుర్రు, పరిటాలవారిపాలెం వరకు వెళ్లే ఏకైక బస్సు సర్వీస్ ఇదే. ఈ గ్రామాల వారికి ఈ సర్వీస్ తప్ప మరే ప్రత్యామ్నాయ ప్రయాణ సౌకర్యం లేదు.

చిలకలూరిపేట-పరిటాలవారిపాలెం ప్రయాణికుల కోసం ఆర్‌టిసి ప్రత్యేకంగా గత 30 సంవత్సరాల నుంచి ఉదయం 5 గంటలకు బస్సు సర్వీస్ నడుపుతోంది. చిలకలూరిపేట నుంచి బయలుదేరి 15 గ్రామాలను కలుపుతూ 7 గంటలకు పరిటాలవారిపాలెం చేరుతుంది. అక్కడ కూలిలను,ప్రయాణికులను తీసుకుని 9 గంటలకు తిరిగి చిలకలూరిపేటకు చేరుతుంది. ఉదయమే కాకుండా మళ్లీ మధ్యాహ్నం, రాత్రి సర్వీసులు కూడా ఉంటాయి. ఈ బస్సును ముఖ్యమంత్రి సభకు మళ్లించడం ఎంత వరకు న్యాయమని కూలిలు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. చిలకలూరిపేట నుంచి పరిటాల వారిపాలానికి బస్సు ఛార్జి రూ.50. అదే పరిటాల వారి పాలెం నుంచి మార్టూరు వరకు రూ.45 .అత్యవసర పనుల కు వెళ్ళాలంటే ప్రత్యే కంగా ఆటో ఎక్కాల్సిందే. బల్లికురవ వరకు రూ.150, మార్టూరు వరకు అయితే కనీసం రూ. 200 తీసుకుంటారు.

చిలకలూరిపేట డిపో మేనేజర్ ఎన్ రాంబాబు మట్లాడుతూ శుక్రవారం నాడు గుంటూరులో 'మేము సిద్ధం' సభకు 40 బస్సులు చిలకలూరిపేట నుంచి వెళ్లినట్లు చెప్పారు. ఉన్నతాధి కారులు తమకు నిర్బంధపు సెలవులు ఇస్తూ, జీతాలు తగ్గిస్తున్నారని డిపో కార్మికులు వాపోతున్నారు.

జగన్ రోడ్ షోతో ప్రయాణికులకు అవస్థ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



ఆటోలు కూడా లేకపోవడంతో నడచుకుంటున్న మిర్చి కూలీలు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రోడ్ షో సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులు తీవ్ర అగచాట్లు పడ్డారు. ఆర్టీసీ బస్సులన్నీ గుంటూరులో జరుగుతున్న మేమంతా సిద్ధం బహిరంగ సభకు తరలి వెళ్ళాయి. ఉన్న అరకొర బస్సులు కూడా 7 కిలోమీటర్ల దూరంలో నిలిపివేశారు. గుంటూరు నుండి వచ్చే బస్సులను కంటెపూడి వద్ద, అమరావతి బస్సులను నందిగామ అడ్డరోడ్డు వద్ద నిలిపివేశారు. నర్సరావుపేట నుండి వచ్చే బస్సు లను పరివర్తన వద్ద నిలిపివేశారు. దీంతో ఆయా మార్గాల్లో ప్రయాణికులకు అగచాట్లు తప్పలేదు. ఆటోలను కూడా నిలిపివేయడంతో సత్తెనపల్లి వచ్చేందుకు ప్రయాణికులు తమ పిల్లలతో, లగేజ్‌తో ఇబ్బందిపడ్డారు. ఆటోలు లేకపోవడంతో మిర్చి కూలీలు అగచాట్లు పడాల్సి వచ్చింది. పిడుగురాళ్ల , మాచర్ల వెళ్ళే ఆర్టీసీ బస్సులను ముందస్తు సమాచారం లేకుండా పేరేచర్ల మీదుగా దారి మళ్ళించడంతో ప్రయా ణికులకు ఇక్కట్లు తప్పలేదు.

స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన కమిషనర్



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏసి కాలేజిలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల సంఘం నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన ఏసి కాలేజిలో స్ట్రాంగ్‌రూమ్స్ ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ ఏసి కాలేజిలో జరుగుతుందని, కాలేజిలో ఈవిఎంలు భద్రపరచడానికి స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలేజి మెయిన్ గేటు నుండి స్ట్రాంగ్‌రూమ్, పరిసరాలు, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల సెంట్రల్ మోనిటరింగ్ విభాగం అబ్జర్వర్ రూమ్‌లో ఉండాలని, సిసి కెమెరాల రికార్డును ప్రత్యేకంగా హార్డ్ డిస్క్‌లో ఏరోజుకి ఆరోజు స్టోర్ చేయాలని, రికార్డింగ్‌లో ఏవిధమైన విద్యుత్, సాంకేతిక లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏఆర్ఓలు సునీల్, ప్రదీప్‌కుమార్, ఈఈలు సుందరరామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న పెదనందిపాడు, నాగులపాడు, అనపర్రు, కొప్పర్రు, రాజుపాలెం, పాలపర్రు మరియు అన్నవరం గ్రామాలకు శనివారం ఉదయం 9. గంటల నుంచి మధ్యాహ్నము 2. గంటల వరకు విద్యుత్ లైన్ ల మరమ్మతులు మరియు ట్రీ కటింగ్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడుతుందని విద్యుత్ శాఖ ఏఈ. బి. వీరాంజనేయులు తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలిలో నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి టౌన్ డిఇఇ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రువారం ప్రకటన విడుదల చేశారు. మరమ్మతులు కారణంగా ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటలు వరకు తెనాలి పట్టణ అలాగే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు. వినియోగదారులు సహకారించాలని కోరారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న గుంటూరు పశ్చిమ ఆర్ఓ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

బియల్ఓలు శనివారం సాయంత్రానికి తమ వద్ద ఉన్న క్లెయిమ్‌లను ఎలక్షన్ సెల్‌లో అందించాలని జిఎంసి అదనపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఏ.యల్ బి.ఈ.డి కళాశాలలో బిఎల్ఓలు, సూపర్వైజర్లు, సెక్టార్, అధికారులతో ఎన్నికల విధులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించబడిన వారు సమన్వయంతో పని చేయాలన్నారు. సెక్టార్ అధికారులతో సమన్వయం చేసుకోకుండా, ఫోన్ కాల్స్‌కి స్పందించని బి.యల్.ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎన్నికల విభాగ సూపరిండెంట్‌ను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6 క్లైమ్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో శనివారం సాయంత్రానికి సబ్మిట్ చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ర్యాంపులు, బాత్‌రూమ్‌లు, కరెంట్, త్రాగునీరు, రూఫ్ లు, ఫ్లోరింగ్, కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేయాలన్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన చేపట్టాలని, గత ఎన్నికల్లో పోలింగ్ శాతంకి మించి పోలింగ్ జరిగేలా భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఆర్ఓలు సి.హెచ్ శ్రీనివాస్, నిరంజన్, ఎన్.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ కాలేజీ వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ప్రారంభం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ బాలుర వసతి గృహాల్లో ఫుల్లి ఆటోమేటిక్ ఆర్.వో. ప్లాంట్లను శుక్రవారం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ప్రారంభించారు. అలాగే సివిల్ అండ్ మెకానికల్ భవనంలో మరొకటి ఏర్పాటు చేశారు. పరిశోధకుల వసతి గహం వద్ద ఉన్న సెడ్మెన్ టేషన్‌ను రీమోడల్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ , ఇంజనీర్ డి ఏ కుమార్ రాజా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రత్నాలచెరువు నివాసితుల ఇళ్లస్థలాలను రెగ్యులరైజ్ చేస్తాం : లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక రత్నాల చెరువు ఎసైన్డ్, చెరువు పోరంబోకు భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి బట్టలుపెట్టి పట్టాలు అందజేస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రత్నాలచెరువు శుక్రవారం రాత్రి రచ్చబండ సభలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక గత పాతికేళ్లలో జరిగిన నష్టాన్ని భర్తీచేసి, మంగళగిరిని అభివద్ధి దిశగా పరుగులు తీయిస్తాం. యువగళంలో రాష్ట్రమంతా తిరిగినా నా మనసంతా మంగళగిరిలోనే ఉంది. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక పేదరికంలేని నియోజకవర్గంగా మంగళగిరి తీర్చిదిద్దడం నా సంకల్పం, అహర్నిశలు శ్రమించి ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతా అన్నారు. రత్నాల చెరువు వాసుల తమ సమస్యలను యువనేత లోకేష్ దష్టికి తెచ్చి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కళాశాలలకు వెళ్లేందుకు సకాలంలో బస్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తదితరు సమస్యలు లోకేష్‌కు తెలిపారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని పారిశుధ్య కార్మికుల హక్కులను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాదరావు కాలరాస్తున్నారని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. పండగ పూట, సెలవు దినాల్లో కూడా పని చేయాలని ఆదేశాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ తన తీరు మార్చుకోకపోతే మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులను భయపెట్టి బెదిరించి పనులు చేయించుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు విడనాడకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. 12వ తేదీ వచ్చినా గత నెలలో ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.



సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెదనందిపాడు విజ్ఞాన కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు



పొనుగుపాడులో మాకినేని చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సైద్ధాంతిక వేత్త మాకినేని బసవపున్నయ్య

ఘన నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో మార్క్సిస్టు సైద్ధాంతికవేత్త మాకినేని బసవపున్నయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ పార్టీ కీలకమైన సమ యంలో సైద్ధాంతికంగా వచ్చిన సమ స్యలను ఎదుర్కోవటానికి మాకినేని బసవ పున్నయ్య కృషి చేశారన్నారు. పార్టీ చీలిక తర్వాత ప్రథమ పొలిట్‌బ్యూరో సభ్యులుగా, జాతీయప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా బాధ్యత నిర్వహించిన బసవ పున్నయ్య నేటి తరానికి ఆదర్శం అన్నారు. సైద్ధాంతిక విలువలు లేకుండా కార్పోరేట్ రాజకీయాలు చేస్తున్న ప్రస్తుత తరుణంలో బసపున్నయ్య లాంటి నేతల ప్రాధాన్యత ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సైద్ధాంతిక విలువల కోసం తమ జీవితాలు ధార పోసిన వ్యక్తులను స్మరించుకుంటూ సమాజ మార్పు కోసం అడుగుల వేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యం.డి.అక్బర్, కె.నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు నాయకులు బి.ముత్యాల రావు, యశ్వంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మాకినేని బసవ పున్నయ్య వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సంద ర్భంగా మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. తొలుత బసవ పున్నయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు జం పని రామారావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొత్త వెంకట శివరావు. కె.వెంకట సుబ్బా రావు, సిహెచ్ యానాదులు, ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.రాజేంద్ర. పి.భువనేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం : మండలంలోని పొనుగుపాడులో బసవ పున్నయ్య వర్ధంతి సభ జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు కొంగర రాఘవయ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రైతు సంఘ నాయకులు జి.వెంకటేశ్వరావు, కె. వెంకటరావు, వై.నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్, జి.శ్రీను, కె.రాజకుమారి పాల్గొన్నారు.

శ్యామ్‌సాగర్‌కు అంబేద్కర్ ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి-తెనాలి



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ పురస్కారానికి అంబటి శ్యామ్‌సాగర్ ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన టాలెంట్ ఎక్స్‌ప్రెస్, శ్రీ శ్రీ మీడియా, టివి 7 న్యూస్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సేవలందించిన వారికి పురస్కారం అందిస్తున్న నేపధ్యంలో పత్రికా రంగానికి సంబంధించి జర్నలిస్ట్ శ్యామ్‌సాగర్‌ను ఎంపిక చేశామని, బస్టాండ్ సమీపంలోని జైభీమ్ అంబేద్కర్ ఫెడరేషన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.రత్నాకర్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహాంలింకన్ అధ్యక్షతన సభ జరుగుతందన్నారు. ఈ సంర్భంగా శ్యామ్‌సాగర్‌ను పలువురు పాత్రికేయులు అభినందించారు.



నూతన గృహాన్ని ప్రారంభించిన పారేపల్లి మహేష్ తదితరులు

పేద కుటుంబానికి పక్కా గృహం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలోని వైయస్సార్ కాలనీ లో నివాసం ఉంటున్న సమాన్ మారెమ్మ కుటుంబంలో ని ఇద్దరు వికలాంగ ఆడపిల్లలకు ఇల్లు కట్టిస్తానని పారేపల్లి మహేష్ హామీ ఇచ్చిన నేపథ్యంలో పక్కా ఇళ్లు కట్టించి శుక్రవారం గృహప్రవేశం చేసి, నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో పారేపల్లి రామకృష్ణ దంపతులు, కుటుంబ సభ్యులు , పారేపల్లి మహేష్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారేపల్లి రామకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో పారేపల్లి మహేష్ చేసే సేవ కార్యక్రమాలకు మరింత చేయూతనిచ్చే విధంగా పారేపల్లి ఫౌండేషన్ ను ప్రారంభించామని దీనికి దాతృత్వం కల అందరూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వూట్ల పాల శ్రీనివాస్, ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్ రావు, దామర్ల మోహన్, కోవెలకారు శివరాం బావాజీ, షేక్ సంధాని, వాకా బాబురావు, చిట్టిబొమ్మ రామకృష్ణ, కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యుకు ఐఎస్ఓ గుర్తింపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సుస్థిరత, సమర్ధవంతమైన వనరుల నిర్వహణ పట్ల నిబద్ధత కలిగిఉన్నందుకుగానూ కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీ ఐఎస్ఓ 14001:2015 మరియు ఐఎస్ఓ 50001:2018 గుర్తింపు పొందిందని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది తమ వర్శిటీకి ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ నిర్వహణ వ్యవస్థల కోసం మరియు ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ సర్టిఫికేషన్‌ల విషయంలో గుర్తింపు సాధించడం గర్వకారణమన్నారు. ఐఎస్ఓ 14001:2015 సర్టిఫికేషన్ అనేది విశ్వవిద్యాలయం యొక్క కార్యకలాపాలు మరియు సౌకర్యాలలో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల తగ్గింపు, వనరుల సంరక్షణ కోసం సమర్థవంతమైన వ్యూహాలను అమలు పరుస్తుందని అన్నారు.కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ సిస్టమాటిక్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ పద్ధతులను పాటిస్తుందన్నారు. ఇది శక్తి వినియోగం, ఖర్చు ఆదా మరియు మరింత స్థిరమైన శక్తి నిర్వహణకు నిదర్శనమన్నారు. సమగ్ర హరిత, పర్యావరణ మరియు శక్తి ఆడిట్ తర్వాత ఈ ప్రతిష్టాత్మక ధవపత్రాలు అందించబడ్డాయని అన్నారు. ఇటీవల యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సర్టిఫికేషన్ వేడుకకు వర్శిటీ డీన్‌లు మరియు అధ్యాపకులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సిజిజిబి చైర్మన్‌గా ప్రమోద్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు ప్రధాన కేంద్రంగా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలలో పనిచేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నూతన చైర్మన్‌గా కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబై ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ గ్రామీణ బ్యాంకు చైర్మన్‌గా బదిలీ అయ్యారు. ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. కాగా ఇప్పటి వరకూ చైర్మన్‌గా పనిచేసిన టి.కామేశ్వరరావు జనరల్ మేనేజర్‌గా పదోన్నతిపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియ ప్రధాన కార్యాలయంలో అగ్రి బిజినెస్ డివిజన్‌కు బదిలీ అయ్యారు.



విద్యార్థులను అభినందిస్తున్న అన్నా నందకిషోర్

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధకు ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. జూనియర్ ఎంపిసిలో 500 మార్కులకుగాను వి.జె.సాయిప్రియ, ఎటిఎస్ వెంకట్ 490, బి.హేమంత్ 488, ఆర్.యోమితా మహి 487, యం.వంశీ వచన్ 486, ఎన్.వి.కౌషిక్ సాయి 486, యం.గాయత్రి 485 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో బి.రాహుల్ 977, బిఎన్ఎస్ ధీరజ్ 969, ఎస్.కె.షహీనా 967, ఎస్.కిషోర్ 966, జిఆర్ఎస్ఎస్ వైష్ణవి 965 మార్కులు సాధించారన్నారు. అలాగే సీనియర్ సిఇసి విభాగంలో డోలీ జైన్ 971, జూనియర్ సిఇసిలో పి.సందీప్ 473 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. ఆయా విద్యార్థులను అన్నా నందకిషోర్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీలక్ష్మి అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి. శ్రీకూర్మనాథ్ తెలిపారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జే.మోహనరావు, వై. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కే.లీలావతి 989, జీ.వైశాలి 988, ఎం.స్నేహ, ఎస్కే.మీరావలి, కే.వంశీ క్రిష్ణ 987, టీ.సంజయ్ తేజ, సీహెచ్.మనస్వి, టీ.సంజయ్ తేజ 986, చైతన్య చంద్రశేఖర్, జీ.శశిధర్, జీ.హారిక, వీవీ.మేఘన, టీ.చైతన్య చంద్రశేఖర్, జీ.శశిధర్‌లు 985, ఆర్.రాఘ మానస, ఎస్.సౌమ్యశ్రీ 984, ఆర్.శివప్రియ, ఎస్వీ గాయత్రి, డీ.చంద్రిక, బీ.శ్రీఅనూహ్య 983, కే.మేధగాయత్రి, డీ.శ్రవంతి 982, ఏ.దీపిక, జీ.కీర్తి, ఆర్.పద్మ 981, ఈ.రిషిత 980 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో వీ.కౌశిక్ 466, జీవీఏ తేజస్వి, వై.పార్థసారథి, జె.హేమంత్‌సందీప్, కే.విష్ణువర్ధన్, ఆర్.శ్రీకాంత్, ఎం.అఖిలేష్, ఎం.హర్షవర్ధన్ 464, బీ.చాంద్‌బాష, ఆర్.చరణ్‌తేజ, రామ సిద్ధార్థ, ధనుష్ కోటి, సీహెచ్.నిఖిల, ఎల్.వర్షిత, పీ.కంచన్ కుమార్, సీహెచ్. అక్షిత, టీ.జాహ్నవి 463, కె.లక్ష్మీ భవాని, ఎం.కవిత, ఓ.భవ్య, కే.యశశ్వి 462, సీహెచ్ఎల్ఎల్ పావని, పీ.నాగసీత, పీ.రేవతి, కే.షేక్ సుహాన 461, కే.ధరణి, కే.భార్గవి, యూ.శ్రీజ, పీ.లక్ష్మి అఖిల్, ఎస్కే.రిజ్వానా, ఎస్వీఎస్ భ్రమరి, టీ.చైతన్య సాయి, వీ. విద్యాకళ, ఎంజీ అశ్వితారెడ్డి 460 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ అధినేత డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు

ఇంటర్ ఫలితాల్లో విజయఢంకా మోగించిన ఎన్ఆర్ఐ

ప్రజాశక్తి-తెనాలి :ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఈవో సిహెచ్ ఉమామహేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం జూనియర్ ఎంపిసి విభాగంలో 470కి ఐదుగురు విద్యార్థులు 465 మార్కులు, పదిమందికి 464, మరో 12 మందికి 463, పద్దెనిమిది మందికి 462, 22 మంది విద్యార్థులకు 461, 27 మందికి 460 మార్కులు, మరో 70 మంది 450 మార్కులకు పైబడి సాధించారన్నారు. అలాగే జూనియర్ బైపిసిలో 440కి ముగ్గురికి 430కి పైగా, ఏడుగురికి 425కి పైగా, పన్నెండు మందికి 420కి పైబడి మార్కులు వచ్చాయన్నారు. జూనియర్ ఎంఈసిలో 500కు 463 మార్కులు అత్యధికంగా సాదించినట్లు చెప్పారు. అలాగే సీనియర్ ఎంపిసిలో 1000కి 988, 987, 986 మార్కులు సాధించారని, అలాగే సీనియర్ బైపిసిలో 1000 మార్కులకు 973, 972, 971, 970 మార్కులతో తెనాలి టౌన్‌లోనే అగ్రగామిగా నిలిచినట్లు చెప్పారు. అలాగే సీనియర్ ఎంఈసిలో 1000కి 952, సీనియర్ సిఈసిలో 1000కి 930 మార్కులు సాదించారన్నారు. విద్యార్థులను అభినందిం చారు. సమావేశంలో ప్రిన్సిపల్స్ ఎస్.శివన్నారా యణ, కె.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో సీఈవో, ప్రన్సిపల్, అధ్యాపకులు


విద్యార్థినులను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

ఇంటర్ ఫలితాల్లో అభ్యుదయ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో అభ్యుదయ మహిళా కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపిసి, బైపిసిలో 98 శాతం, ఎంఇసి, సిఇసిలో 96శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బి.రోహిణిదేవి తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపిసి, బైపిసిలో 99శాతం, ఎంఇసి, సిఇసిలో 95 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో యన్.సారిక 977 మార్కులతో మొదటి స్థానంలో, జూనియర్ ఇంటర్‌లో బి.లూథియా 447 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. ఆయా విద్యార్థులకు అధ్యాపకులు, డైరెక్టర్ అభినందనలు తెలిపారు.



ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చటారని ఎగ్జిక్యూటివ్ ఎజిఎం దుర్గాప్రసాద్ తెలిపారు. జూనియర్ ఎంపిసిలో యం.ఉమామహేశ్వరి, ఎ.నాగప్రాణదీప్, జి.వైష్ణవి 466 మార్కులు, బైపిసిలో సిహెచ్.వెంకట అఖిల్, పి.కారుణ్య ప్రియదర్శి, జె.శ్రీకీర్తన, బి.అలేఖ్య, షేక్.నిహాల్ పర్వీజ్, ఎ.లోహిత 434 మార్కులు సాధించారన్నారు. అలాగే సీనియర్ ఎంపిసి విభాగంలో యం.విద్య వైష్ణవి 991, ఆర్.సౌజన్య, పి.దీపిక, షేక్.నన్ను ఆర్షియా, ఎస్.ఉషాచౌదరి 989 మార్కులు, బైపిసి విభాగంలో జి.ఆకాంక్ష 987, ఎండి.ఆర్షియా హసీనా 986 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో దుర్గాప్రసాద్‌తోపాటు, డీన్‌లు కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, అసోసియేట్ డీన్ హరిబాబు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు.



ఇంటర్ ఫలితాల్లో ఆర్కా విజయపరంపర

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాదికూడా ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆర్కా డైరెక్టర్లు వి.అనిల్‌కుమార్, పి.వాసుబాబు తెలిపారు. జూనియర్ ఎంపిసిలో డి.సాయి సుమన్వి 464, బైపిలో డి.అక్షయరెడ్డి 432 మార్కు లు సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో యం.యశస్విత 987, బైపిసిలో రావినూతల శామ్యూల్ 983 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను డైరెక్టర్లతోపాటు డీన్ కె.శ్రీనివాసు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ చూపారు. ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సిస్టర్ కులందైట్రీజా తెలిపారు. సీనియర్ బైపిసిలో ఎన్.స్వప్నశ్రీ వెయ్యి మార్కులకు 983, డి.వరలక్ష్మి 962, మౌనిక 961, సీనియర్ ఎంపిసి షేక్.సమీరా 972, వి.భవశ్రీ 967, కె.రిషిత 955, డి.వైష్ణవి 948, జి.సాయిసుప్రియా 945, సిఇసిలో టి.హారిక 960 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో వి.చాతుర్య 470కిగాను 458, డి.రమ్య 457, లావణ్య 456, బైపిసిలో టి.జాయిస్ 440 మార్కులకుగా 403 మార్కులు సాధించారన్నారు.



ఎన్ఆర్ఐ విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి-గుంటూరు :ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విజయఢంకా మోగించిందని కళాశాల సిఇఒ సిహెచ్.ఉమామహేశ్వరరావు తెలియజేశారు. జూనియర్ ఎంపిసిలో ఐదుగురికి 465, పది మందికి 464, 12 మందికి 463, 18 మందికి 462, 22 మందికి 461, 27 మందికి 460, 75 మందికి 450 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ బైపిసిలో ఏడుగురికి 434, 12 మందికి 420 ఆపైన మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంఇసిలో 463, సీనియర్ ఎంపిసిలో 989, 988, 987, 986 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీనియర్ బైపిసిలో 973, 971, 970, సీనియర్ ఎంఇసిలో 952, సీనియర్ సిఇసిలో 930 మార్కులను తమ విద్యార్థులు సాదించినట్లు చెప్పారు.

మ్యాట్రిక్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :ఇంటర్ ఫలితాల్లో మ్యాట్రిక్స్ అకాడమీ విద్యార్థులు విజయదుందుబి మోగించారని సంస్థ డైరెక్టర్లు బి.రామిరెడ్డి, పి.ఏడుకొండలు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 99శాతం, ద్వితీయ సంవత్సరంలో 99శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో కె.చరణ్‌తేజ 466, కె.పరిమళ సౌమ్య 463, డి.బి.వి.నగేష్ 460, సీనియర్ ఇంటర్‌లో వి.జ్యోతిక 980, పి.ఐ.శైలు 979, ఎస్‌కెఎం చాందిని 972 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అభినందించారు.

నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :ఇంటర్ పలితాల్లో నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు విజయదుందుబి మోగించారని అకడమిక్ ఇన్‌చార్జి తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసరెడ్డి, కోర్ డీన్ వీరగంధం తెలిపారు. ప్రథమ సంవత్సరంలో జి.దియారేషమ్ 466, టి.జాహ్నవి త్రిష, బి.జ్ఞానవర్షిణి, ఎం.జానీభాషా, ఎం.దిలీప్ వినయ్, కె.షణ్ముకవర్ధన, జి.హాసిని 465, బైపిసిలో జివిఎల్ శ్రీదుర్గా, డి.కుషల్‌సాయి, షేక్.సుబాసుఫియా, జి.కుసుమా, షేక్.అయేషా సిద్దికా 432 మార్కులు సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో యు.ప్రియతమ్ సాయి 990, వి.కావ్య 987, యంపిసిలో పి.రుచిత హాసిని 986 మార్కులు సాధించారన్నారు.